


# మనం

**మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట**

ఆదివారం | 26 | ఏప్రిల్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com


## బ్రహ్మం గారి మఠం

# అభివృద్ధికి కృషి

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**76వ ఆరాధన మహోత్సవాలకు హాజరైన మంత్రి**

**పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటు మియా**

తెలంగాణ ఏకైక బ్రహ్మంగారి మఠంగా విరాజిల్లుతున్న రేగోడ్ మండల కేంద్రంలోని బ్రహ్మంగారి మఠం, శరభాంక లింగమయ్య గార్ల మఠం 76వ ఆరాధన మహోత్సవాల్లో తెలంగాణ హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ముందుగా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటు మియా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి మంత్రి దామోదర స్వయంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇక్కడే 600 ఏళ్ల చరిత్ర కలిగిన శరభాంక లింగమయ్య గార్ల మఠం నిజ సమాధిని దర్శించుకుని విశిష్టతను పూజారి శివకుమార్ ని అడిగి తెలుసుకున్నారు.

*– వట్పల్లి, ఏప్రిల్ 25, మనం న్యూస్*

## జాబ్‌మేళాలో 624 మందికి

# నియామక పత్రాలు

**సీపీ రష్మీ పెరుమాల్ ఐపీఎస్**

**సిద్దిపేట పోలీసు 'ఉద్యోగ మిత్ర' మెగా జాబ్ మేళా విజయవంతం**

**2000 మందికి పైగా అభ్యర్థులు హాజరు**

**పాల్గొన్న 65 ప్రముఖ కంపెనీలు**

**వివిధ రంగాల్లో ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక**

2



సిద్దిపేట జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సిద్దిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన " సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర - మెగా జాబ్ మేళా 2026" శనివారం ఘనంగా ముగిసింది. స్థానిక పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి యువత భారీగా హాజరై అపూర్వ స్పందనను కనబరిచారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 65 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లో ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఐటి, ఫార్మా, టెక్నికల్, స్కిల్డ్ వర్క్, సేల్స్ డ సర్వీసెస్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంచగా, 2000 మందికి పైగా అభ్యర్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు.

*– సిద్దిపేట రిపోర్టర్, ఏప్రిల్ 25 మనం న్యూస్*

## నకిలీకి అడ్డుకట్ట..

# రైతుకు భరోసా

**విత్తన నాణ్యతపై.. సర్కారు దృష్టి**

**రైతన్నకు నమ్మకమైన విత్తనం అందించడమే లక్ష్యం**

**విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**




సంగారెడ్డి ఏప్రిల్ 25 మనం న్యూస్ ప్రతినిధి : రైతులకు నమ్మకమైన దిగుబడిని అందించి నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులు. విత్తన డీలర్లు సహకార సంఘ ఏపీఓల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. యధా బీజం తధా సస్యం అనే సూత్రాన్ని ప్రస్తావిస్తూ నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న, సోయాబీ, కందులు, మినుములు, పెసలు, సాగు ఎక్కువగా

- మిగతా 2లో..

# జాబ్‌మేళాలో 624 మందికి నియామక పత్రాలు




సిద్దిపేట రిపోర్టర్, ఏప్రిల్ 25 మనం న్యూస్ : ముఖాముఖి ఇంటర్వ్యూల అనంతరం 624 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ నియామక మేళాలో గణనీయ సంఖ్యలో మహిళా అభ్యర్థులు పాల్గొని విజయవంతంగా ఉద్యోగాలను సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, ఐపీఎస్ ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పోలీసు శాఖ బాధ్యతలు కేవలం శాంతిభద్రతల పరిరక్షణతో మాత్రమే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సులో భాగస్వామ్యం వహించడం కూడా మా కర్తవ్యం. యువతను సరైన దిశలో నడిపిస్తూ, వారి భవిష్యత్తుకు దృఢమైన పునాది వేయడం కోసం 'ఉద్యోగ మిత్ర' కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తోంది. ఒకే రోజు 624 మందికి ఉపాధి అవకాశాలు లభించడం ఎంతో ఆనందదాయకం" అని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇటువంటి గొప్ప అవకాశాన్ని కల్పించిన సిద్దిపేట పోలీసు యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అవగాహన పెరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఎ.ఆర్) సుభాష్ చంద్రబోస్, ట్రైనీ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, కంపెనీ ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








# ఎమ్మెల్యే కేఎంఆర్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు



జహీరాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్: జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుకు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, వివిధ ప్రాంతాల కౌన్సిలర్లు, తదితరులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి, అక్కడ శాలువాలతో పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించారు. బోకెలు కూడా ప్రత్యేకించి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు బండి మోహన్, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ యాఖుబ్, మహిపాల్ యాదవ్, మొహమ్మద్ గౌసోద్దిన్ గోరి, మొహమ్మద్ జుబేర్, బిఆర్ఎస్ యూత్ లీడర్ ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మం గారి మఠం అభివృద్ధికి కృషి

వట్పల్లి, ఏప్రిల్ 25, మనం న్యూస్ : అనంతరం మంత్రి మాట్లాడుతూ మఠం అభివృద్ధికి తను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ఉత్సవాల నిర్వహణకు కావలసిన అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకురావాలని మఠం కమిటీ అధ్యక్షుడు పూర్ణచెందర్ కు తెలిపారు. అనంతరం సింగర్ మహేష్ ముదిరాజ్ రచించి పాడిన బ్రహ్మంగారి జాతర పాటను మంత్రి విడుదల చేశారు. సాయంత్రం ఘనంగా బండ్లఊరేగింపు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చక్రపాణి ఆధ్వర్యంలో ప్రత్యేక నృత్యాలు నిర్వహించారు. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా కనువిందు చేసిన కళాకారుల బృందం. ఈ కార్యక్రమంలో జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నే భాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, పీసీసీ సభ్యులు ఎం. కిషన్, మాజీ జడ్పీటీసీ రాజేందర్ పాటిల్, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్, ఏఎంసి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, ఫాజిల్, నాయకులు పుట్టి దుర్గయ్య, కె. ప్రభాకర్, బర్గారెడ్డి, హైటెక్ రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న స్వతంత్ర కౌన్సిలరు నయ్యర్ మొహమ్మద్ జాఫర్

## పేదింటి యువతి పెళ్లికి రూ.20 వేలు, క్వింటల్ బియ్యం అందజేత



జహీరాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్: ఇటీవల జరిగిన జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 34వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తిరుగు బాటు అభ్యర్థిగా పోటీచేసిన నయ్యర్ మొహమ్మద్ జాఫర్ ను భారీమేజారిటీతో ఆ వార్డు ఓటర్లు గెలిపించారు. అప్పట్లో ఆ వార్డు ఎన్నికల్లో భాగంగా పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో శాంతి నగర్ లో భాగమైన 34వ వార్డు కౌన్సిలరు అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో నయ్యర్ మొహమ్మద్ జాఫర్ వార్డు వాసులకు ఎన్నికల్లో విజయం సాధిస్తే వార్డు పరిధిలోని ప్రతి పేదింటి ఆడపిల్ల వివాహానికి కానుకగా క్వింటల్ బియ్యంతో పాటు, 20 వేల రూపాయల నగదు సహాయాన్ని అందిస్తానని ఇచ్చిన మాటను, విజయం సాధించిన తొమ్మిదవ రోజు నుంచే అమలు చేస్తూ, ఔరా అనిపించుకొని మాటను నిలబెట్టుకోవడంపై వార్డు వాసులు, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక కౌన్సిలరు ప్రతినిధి మొహమ్మద్ జాఫర్ కు కృతజతలు తెలుపుతున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఇప్పటివరకు 8 మంది పేదింటి ఆడపిల్లల (లబ్ధిదారుల)కు క్వింటల్ బియ్యంతో పాటు, 20 వేల రూపాయలు చొప్పున ఇచ్చి తాను ఎన్నికల్లో పోటీ సందర్భంగా ప్రజలకిచ్చిన మాటను (హామిని) నిలుపుకొంటున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జాఫర్ మాట్లాడుతూ కౌన్సిలరు ఎన్నికల్లో తన సతిమణి నయ్యర్ పోటీ చేస్తూ విజయం సాధించిన అనంతరం వార్డుకి చెందిన నిరుపేద ఆడపడుచుల వివాహానికి 20 వెయ్యిల నగదు సహాయం, క్వింటల్ బియ్యం ఇస్తామని చెప్పడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారమే విజయం సాధించిన తదుపరి మాటను నిలుపుకున్నామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు ఇది కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నిసార్, మొహమ్మద్ ఆమెర్, మొహమ్మద్ అక్బర్, సయ్యద్ అరాఫత్ పాల్గొన్నారు.

# నకిలీకి అడ్డుకట్టు.. రైతుకు భరోసా

మొదటి పేజీ తరువాయి

పండించడంతో రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలని సూచించారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సమయంలో వారికి నాణ్యమైన విత్తనాలు అందించడం మన అందరి బాధ్యత అని అన్నారు. రైతులు వరి సాగుపై కాకుండా లాభదాయకమైన వంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో సమావేశమై వారికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు. వానాకాలం సీజన్ కు సిద్ధం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో విత్తన కొరత లేదని అన్నారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలను వీలర్లు అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసిహెచ్ఓ కిరణ్ కుమార్, సోమేశ్వర్ . డి.ఎస్.పి సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరులో 4వ జనరల్ బాడీ సర్వసభ్య సమావేశం

ఝరాసంగం. ఏప్రిల్ 25.మనం. న్యూస్ : ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామంలో 4వ సాధారణ సభని కొల్లూరు గ్రామ సర్పంచ్. శివరాజ్ అధ్యక్షత నా పాలకవర్గం మరియు గ్రామ స్థాయి అధికారుల అధ్వర్యంలో నిర్వహించి గ్రామములో గల ప్రజా శ్రేయస్సు , ప్రజా సంక్షేమం, రైతుల సమస్యలపైన, గ్రామాభివృద్ధికి వివిధ జరిగిన పనులు మరియు జరుగబోయే పనులు మరియు వివిధ సమస్యల పైన చర్చించడం జరిగింధి...ఈ సమావేశంలో గ్రామ పాలకవర్గం మరియూ గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ వెంకటరాములుకు ఎస్పీ నివాళి

**వెంకటరాములు కుటుంబానికి అండగా ఉంటాం**



సంగారెడ్డి ఏప్రిల్ 25 మనం న్యూస్ ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు నారాయణఖేడ్ పట్టణంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై, వెంకటరాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వెంకటరాములుకు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు తేది 23.04.2026న నారాయణఖేడ్ నుండి జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు బైక్‌పై వెళ్తుండగా, ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో న్యాల్కల్ మండలం, చాల్కి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీశైలం పాల్గొన్నారు.



# భవనం పైనుంచి పడి తాపీ మేస్త్రి మృతి



వర్గల్ ఏప్రిల్ 25 మనం న్యూస్ : వర్గల్ మండలం నాచారం గ్రామంలో భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గిర్మాపూర్ గ్రామానికి చెందిన గరుగుల ఎల్లయ్య(60) శుక్రవారం తాపీ పని చేయడానికి నాచారం గ్రామానికి చెందిన సీను ఇంటికి వెళ్లి మొదటి అంతస్తులు సజ్జల పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా తలకి గాయాలైనాయి. దాంతో గజ్వేల్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గౌరవం పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతుని భార్య కమలమ్మ తెలియాలి మేరకు ఫిర్యాదున్నరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**గాంధీ ఆసుపత్రి మార్చురిలో మృతదేహం**



పుల్కల్ ఏప్రిల్ 25 (మనం న్యూస్) చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులో సంగారెడ్డి–నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారి పై ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడు. పుల్కల్ ఎస్ఐ నల్ల విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 9వ తేదీన 60 ఏళ్ల వయస్సు గల వ్యక్తి తలపై గాయాలతో అపస్మారక స్థితిలో కనిపించాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఎన్హెచ్ఏఐ అంబులెన్స్ సిబ్బంది సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి, చికిత్స అందించారు. అయితే, పరిస్థితి విషమించడంతో 17వ తేదీన మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు చామన ఛాయ రంగు. 5.4 అడుగుల ఎత్తు కలిగి ఉండి, తెలుపు రంగు ఫుల్ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, మృతదేహం గాంధీ ఆసుపత్రిలోని మార్చురిలో భద్రపర్చినట్లు ఎస్ఐ విశ్వజన్ తెలిపారు. ఎవరైనా సదరు వ్యక్తిని గుర్తు పట్టినట్లయితే పుల్కల్ పోలీస్ స్టేషన్ ఫోన్ 8712656754కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# మేడే కార్యక్రమాలను జయప్రదం చేయండి

**బిఎల్టియూ**



సిద్దిపేట రిపోర్టర్, ఏప్రిల్ 25 మనం న్యూస్ : బి ఎల్ టి యూ ఆధ్వర్యంలో జరిగే మేడే కార్యక్రమాలను జయప్రదం చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ బి ఎల్ టి యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తలారి ప్రవీణ్ బీడీ రంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడవేర్గ్ శ్రీహరి లు పిలుపునిచ్చారు. దేశాయి బ్రదర్స్ బీడీ కంపెనీ కార్మికులతోని కలిసి బహుజన కార్మిక వారోత్సవాలా కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 4 లేబర్ కొడుల వల్ల కార్మిక వర్గం వారి హక్కులను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. 300 మంది కంటే తక్కువ వున్నా కంపెనీలను మూసివేయడం, యూనియన్ పెట్టుకోవడానికి నిబంధనలు పెట్టడం, సమ్మె చేసే హక్కు లేకపోవడం, కనీస వేతనాల చట్టం అమలు కాకపోవడం, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచక పోవడం,ఇవన్నీ కార్మిక వర్గం మీద దాడే అని తెలిపారు. కావున ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే మేడే కార్యక్రమాలలో సిద్దిపేట జిల్లా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక వర్గ ఐక్యతను చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీసఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డబ్బేట ఆనంద్, నాయకులు ర్యాకం మహేష్,దేశాయ్ బ్రదర్స్ బీడీ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

# చౌటకూరలో రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



చౌటకూర్ ఏప్రిల్ 25 (మనం న్యూస్) : మండల కేంద్రమైన చౌటకూర్లో వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నాలుగవ వార్షికోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవ వేడుకల నిర్వహణతో గ్రామం లో పండుగ శోభ సంతరించుకొన్నది. ఉదయం గోపూజ, గణపతి పూజ ఆవాహిత దేవత పూజ, లక్ష్మీగణపతి హవనము చేపట్టారు. గౌడ సంఘం అధ్వర్యంలో మధ్యాహ్నం సమయంలో డోలు వాయిద్యాల చప్పుళ్లతో సమీపంలోని మంజీర నదికి తరలివెళ్లారు. నదిలో అమ్మవారికి గంగా తెప్పోత్సవం, గంగామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే సహపంక్తి భోజనాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# సిద్దిపేటలో ఘనంగా పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం

**పాల్గొన్న సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజాల హరికృష్ణ, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు**

సిద్దిపేట రిపోర్టర్, ఏప్రిల్ 25 మనం న్యూస్ : సిద్దిపేట పట్టణంలో గ్రామదేవతలైన పెద్దమ్మ-పెద్దిరాజుల దివ్య కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ హాజరై, అమ్మవారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అనంతరం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ నీలం మధు ను ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ప్రజల సంక్షేమం, శాంతి, సౌభాగ్యాల కోసం అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనంతరం సిద్దిపేట 10 వ వార్డులో కాంగ్రెస్ నాయకులడు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ--పెద్దిరాజుల కల్యాణ మహోత్సవంలో పాల్గొని, సంప్రదాయ పద్ధతుల్లో జరిగిన వేడుకలను దర్శించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ



మహోత్సవంలో పాల్గొన్న నేతలు అమ్మవారి కటాక్షం అందరికీ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలిముద్దీన్ అహ్మద్, కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, డిసిసి మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజాల గోపిక్రిష్ణ, రాజబహదూర్ రెడ్డి,వాహబ్, రషద్, కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు,భిక్షపతి,బర్మా రాములు, అంజి రెడ్డి,రాములు,బుగ్గ రాజేశ్వేరా చైర్మన్ కరుణాకర్ భాగన్న,వైస్ చైర్మన్ లు వంశీ,టెంపుల్ డైరెక్టర్ ఉప్పెరెట్ల సంతోష్, వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా పవన్, ఏరాబోలు రాజి రెడ్డి,అనిల్ రెడ్డి ప్రవీణ్,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా ఆస్తి మేము అమ్ముకున్నాం,కబ్జా అని పుకార్లు నమ్మొద్దు

**కత్తులతో రాళ్లతో దాడి చేసి తలలు పగలగొట్టారు**

**వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తిలో మాకు పాలు ఉండదా**

**మాకు నమ్మకమైన బాలాజీ రియల్ ఎస్టేట్ వాళ్లకు విక్రయించాం**

**ఆస్తి తగాదా విషయంలో మంత్రి పేరు రావడం దురదృష్టకరం**




సిద్దిపేట రిపోర్టర్, ఏప్రిల్ 25 మనం న్యూస్: సిద్దిపేట పట్టణంలో మైత్రివనం సమీపంలో గల భూ తగాధ విషయం లో రాజకీయ ప్రమేయం ఉందంటూ ఒక మంత్రి పేరు రావడం దురదృష్టకరమని భూ తగాధలో ఉన్న బాధితులు మాట్లాడుతూ రంగాధాంపల్లి మరియు మైత్రివనం సమీపంలో గల సర్వేనెంబర్ 974,975,978,988,1005,1006 సర్వే నెంబర్లకు సంబంధించి గత కొంతకాలంగా వస్తున్న రాజకీయ ఆరోపణలు కేవలం తప్పుదారి పట్టించడానికి మాత్రమేనని ఇందులో ఎవరి ప్రమేయం లేదని తమ ఆస్తిని తామే ఇష్టపూర్వకంగా అమ్ముకున్నామన తెలిపారు. రాగం మల్లయ్యకు ఐదుగురు కుమారులు ఉంటే ఒకరు సిద్దిపేట పరిధిలో నివాసం ఉ ంటున్నారని నలుగురు వరంగల్ పరిధిలో నివాసం ఉంటున్నారని తెలిపారు. 1992 వ సంవత్సరంలో భూ అసలు యజమాని రాగం మల్లయ్య చనిపోయే నాటికి సుమారు 28 ఎకరాల భూమి ఉంది అని అది తమ కుమారులైన ఐదుగురికి సరి సమానంగా పంచి ఆ కాలంలోనే అందరికీ పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య తమకు వచ్చిన ఐదు ఎకరాలతో పాటు మిగిలిన నలుగురి కుమారుల ఆస్తిని కూడా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకున్నాడని వారు ఆరోపించారు. అంతేకాకుండా అనేకసార్లు మిగిలిన నలుగురి కుమారులకు ఇక్కడ స్థలం లేదని గొడవలకు దిగినప్పుడు నలుగురి వద్ద ఉ న్న పాస్ బుక్ మరియు డాక్యుమెంట్స్ ను సుమారు 1998 నుండి ఇప్పటివరకు అనేకసార్లు అధికారులకు సమర్పించి క్లియరెన్స్ ఆర్డర్స్ తీసుకున్నట్లు వారు తెలిపారు. అయినప్పటికీ దౌర్జన్యం చేస్తూ గొడవలకు దిగుతూ సర్వేకు వచ్చిన అధికారులపై దాడులు చేస్తూ రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులు వారి కుమారులు నానా హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిలో ముగ్గురు కుమారులు 2007వ సంవత్సరంలో తమ అవసర నిమిత్తం తమ పాలుకు వచ్చిన భూమిలోనుండి ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆరు ఎకరాలు అమ్ముకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న నలుగురు కుమారుల ఆస్తిని సుమారు 15 ఎకరాలు తమకు నమ్మకం ఉన్న బాలాజీ రియల్ ఎస్టేట్ పేరిట ఉన్న సంస్థకు అమ్ముకున్నామని తెలిపారు. ఏ అధికారి ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నాడని తమకు సంబంధం లేదని ఒక రియల్ ఎస్టేట్ సంస్థ అన్న నమ్మకంతోనే ఆస్తిని విక్రయించామని పదేపదే రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావించడం దురదృష్టకరమని ఇది సమంజసం కాదని తెలిపారు. తమ ఆస్తిని ఎవరు కబ్జా చేయలేదని తాత ముత్తాతల నుండి వచ్చిన ఆస్తిని వారసత్వంలో భాగంగానే ప్రభుత్వం ఇచ్చిన క్లియరెన్స్ ఆర్డినెన్స్ కాపీల ఆధారంగానే తమ ఆస్తిని విక్రయించుకున్నామని తెలిపారు. సిద్దిపేటలో నివాసముంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రస్తుతం సిద్దిపేట పరిధిలో ఉ న్న 15 ఎకరాలతో ఎటువంటి సంబంధం లేదని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. తాము కబ్జాలో లేమని అనే మాట అవాస్తమని కబ్జాలోనే ఉన్నామని సర్వేయర్ తో బౌండరీ కూడా చేయించుకున్నామని అన్ని పూర్తయిన తర్వాతనే స్థలాన్ని విక్రయించామని తెలిపారు. వరంగల్ మరియు సిద్దిపేట పరిధిలో రాగం మల్లయ్య అయిదుగురి కుమారులకు సమాన ఆస్తులు ఉన్నాయని అందులో భాగంగానే మిగిలిన నలుగురు కుమారులు సిద్దిపేటలో తమకు వచ్చిన స్థలాన్ని విక్రయించుకున్నామని ఎవరి ఆస్తిని అక్రమంగా తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో బాధితులు రాగం వెంకటేష్ యాదవ్ ,రాగం ఆంజనేయులు యాదవ్,లెదండి సులోచన యాదవ్,ముద్దం లలిత యాదవ్,మదిగాని అనురాధ యాదవ్,పెద్దపులి రేవతి యాదవ్,తెల్జీరు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లోక్‌సభ ఇంచార్జ్ నీలం మధును కలిసిన ఏఎంసి వైస్ చైర్మన్ పవన్ కుమార్



నంగునూరు ఏప్రిల్ 25 మనం న్యూస్:– సిద్దిపేట జిల్లా నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ శనివారం రోజున నియోజకవర్గ క్యాంపు కార్యాల యంలో నియోజకవర్గ ఇంచార్జ్ హరికృష్ణతో కలిసి నీలం మధును కలవడం జరిగింది.ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి గురించి కూలంకషంగా పలు అంశాల గురించి చర్చించారు. ఆయన రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి రైతు సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజబాబు రెడ్డి ఏఎంసి డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, తిప్పల రాజేశ్వర్, రంగు అశోక్,జీవన్ నాయక్, చిన్న శ్రీనివాస్ రెడ్డి పిడిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవణ సిద్ధేశ్వర జయంతి

ఝరాసంగం. ఏప్రిల్. 25.మనం. న్యూస్ : ఝరాసంగం మండలంలోని ఈద్దులపల్లి గ్రామ శివారులో వెలసిన జగద్గురు రేవణ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి జయంతోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం అంకురార్పణ, ధ్వజారోహణం, విఘ్నేశ్వర పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, శిఖర పూజ నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం నైవేద్యం, హారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో ఈద్దులపల్లి, ఝరాసంగం, మేదపల్లి, దేవరంపల్లి, గినియార్ పల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మాతృశ్రీ మఠం శివలీలమ్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బసవరాజ్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య పాటిల్, పాండు, నాగరాజు, బక్కన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవే మా లక్ష్యం

## వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్

**స్థానిక కాంగ్రెస్ నాయకులపై ధ్వజమెత్తిన సిజిఆర్**

**సీజీఆర్ కార్యాలయం ఒక జనతా గ్యారేజ్ లాంటిది**

**పార్టీలు, రాజకీయాలకతీతంగా 24 గంటలు సేవలు అందించడమే లక్ష్యం**

**కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి**

**నరేందర్ రెడ్డి రాజీనామా చేస్తే కార్యకర్తను పెట్టి గెలిపించుకుంటా**

**నియోజకవర్గ పునర్విభజన జరిగితే పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : సిజిఆర్**



గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 25 : రాజకీయం అంటేనే ప్రజల కోసం పనిచేయడం అని వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. సిజిఆర్ కార్యాలయం ఒక జనతా గ్యారేజ్ లాంటిదని సాధారణ కార్యాలయం కాదని ప్రజా సమస్యలకు స్పందించి పరిష్కరించే కార్యాలయం అని ఆయన తెలిపారు. శనివారం నాడు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తీరుపై పై విధంగా స్పందించారు. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా 24 గంటలు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడమే సి జి ఆర్ ట్రస్ట్ లక్ష్యమని సి జి ఆర్ పేరు పై తాను ఎలాంటి రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోలేదని ట్రస్ట్ పేరున ఎటువంటి లావాదేవీలు జరగలేదని అనవసర రాద్ధాంతం చేసి రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఇది సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల వారిని నమ్మలేదని ఐదు మున్సిపాలిటీల్లో గులాబీ నాయకుల్ని గెలిపించాలని ఆయన తెలిపారు. గతంలో కాటా శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ గా ఉన్నప్పుడు రెండు సంవత్సరాలకే సస్పెండ్ అయిన విషయాన్ని గుర్తు చేస్తూ తాము తమ కుటుంబం ఏనాడు అటువంటి పరిస్థితులు ఎదుర్కోలేదని అభివృద్ధి గురించి మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి నేతల వరకు అభివృద్ధి జరగని ఎడల కచ్చితంగా నిలదీసి అడుగుతానని ఆయన ఉద్ఘాటించారు. పటాన్ చెరువులో జిఎంఆర్ అండగా ఉన్నారని గుమ్మడిదలలో సి జి ఆర్ ప్రజాసేవలో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనకు పెద్దన్నలాంటి వారని నియోజకవర్గాలకున్నర విభజన జరిగితే బి ఆర్ ఎస్ పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తాను మండల స్థాయి నేతను కాదని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు అభిశెట్టి రాజశేఖర్, సంజీవరెడ్డి, కిషన్, సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శిశువును హత్యచేసిన
# దంపతులు అరెస్ట్

మనం న్యూస్ అక్కన్నపేట్ ఏప్రిల్ 25 : అక్కన్నపేటలో గత సంవత్సరం జూలై నెలలో/తేదీ:29-07-2025 రోజున అక్కన్నపేట మండలం కేషనాయక్ తండా శివారులోని వాగులో గుర్తు తెలియని పసికందు యొక్క శవం నీటి ప్రవాహంలో కొట్టుకొచ్చినట్టుందని కేశ నాయక్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కన్నపేట యస్.ఐ. కేసు నమోదు చేసి అక్కన్నపేట యస్.ఐ. సి.హెచ్. ప్రశాంత్ మరియు హుస్నాబాద్ సి.ఐ. కె.శ్రీను విచారణ చేపట్టగా కేశ నాయక్ తండా కు చెందిన బానోతు లక్ష్మీ కి లేటు వయస్సులో ప్రెగ్నెన్సీ కాగా అప్పటికే ఆమె కూతుర్లకు పెళ్లి కావడంతో బయటకు తెలిస్తే పరువుపోతుందనే భయంతో భార్యభర్తలిద్దరూ కలిసి ఎవరికి తెలియకుండా అబార్షన్ చేసుకోవాలని నిర్ణయించుకొని కుందానవానిపల్లి కి చెందిన ఆర్.యం.పి. సహకారంతో టాబ్లెట్స్ వేసుకొగా బ్రతికి ఉన్న శిశువు పుట్టడంతో బయటకు తెలిస్తే పరువుపోతుందనే భయంతో శిశువును ఎవరికి తెలియకుండా రహస్యం గా చంపాలనే ఉద్యేషముతో అప్పుడే పుట్టిన శిశువును వారి ఇంటి సమీపంలోని నీటి కాలువలో పడేయగా శిశువు నీటి ప్రవాహంలో మునిగి చనిపోయినట్టు విచారణలో శాస్త్రీయ ఆధారాల ద్వారా తెలిసినది. ఈ కేసులో చనిపోయిన శిశువు మరణానికి కారణమైన మృత శిశువు తల్లిదండ్రులు బానోతు లక్ష్మి , రాజు లను మరియు ఎలాంటి అనుమతి లేకుండా వారికి టాబ్లెట్స్ ఇచ్చి సహకరించిన ఆర్.యం.పి వంశీ . ని అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు తరలించడమైనదని ఏసిపి సదానందం తెలియజేశారు.

## ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల డిమాండ్
# ప్రభుత్వ విలీనం

### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

**దశాబ్దాల పాటు పెండింగ్ లో ఉన్న సమస్యను నెరవేర్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు : ఉమ్మడి జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి**



హుస్నాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిగణలో తీసుకుని దశాబ్దాల పాటు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు ముందుకొచ్చిందని,అదేవిధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు 11 శాతం పి ఆర్ సి ని ప్రకటించడం పట్ల కార్మికుల తరపున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు మంత్రుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.ముఖ్యంగా ఆర్టీసి సమ్మెలో భాగంగా నర్సంపేట డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మ బలిదానానికి పాల్పడడం యావత్ తెలంగాణ కార్మిక లోకానికి కలిచివేసిందని అతని కుటుంబానికి ఆర్టీసీ జేఏసీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నానని రాబోయే కాలంలో వారి కుటుంబానికి రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు.మరియు ఆర్టీసీలో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రాబోయే కాలంలో ఆర్టీసీ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.కార్మికుల సంక్షేమమే ముఖ్యమని ఈ సందర్భంగా ఎంపి రెడ్డి తెలిపారు

## పాఠశాలను కూల్చేసిన దోషులను
# కఠినంగా శిక్షించాలి

### ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటీ డిమాండ్



పటాన్‌చేరు, ఏప్రిల్ 25, మనం న్యూస్ : సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఏమాత్రం ఖాతరు చేయకుండా ప్రభుత్వ పాఠశాలను కూల్చేసి కబ్జాకు యత్నించిన వ్యక్తులను గుర్తించి వెంటనే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు. పటాన్ చెరు లోని స్థానిక పంచముఖ హనుమాన్ మందిరంలో శనివారం జిల్లా పరిషత్ పాఠశాల పరిరక్షణ కోసం పూర్వ విద్యార్థులు , విద్యాభిమానులు సమావేశమై ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటీగా ఏర్పడ్డారు. ఈ సమావేశంలో సుప్రీం కోర్టు స్పష్టమైన ఆంక్షలు విధించినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలను కూల్చివేసిన ఘటనపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ఆస్తులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. సుప్రీం కోర్టు స్టే ఆర్డర్ అమలులో ఉండగా, చట్టాన్ని ధిక్కరించి పాఠశాల భవనాన్ని కూల్చివేసిన వారిని వెంటనే గుర్తించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. గతంలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను, అవే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే పునర్నిర్మించాలని కోరారు. పాఠశాల ప్రాంగణ రక్షణ కోసం గతంలో ఉన్న మాదిరిగానే రెండు పటిష్టమైన బందోబస్తు గేట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విలువైన పాఠశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సందర్భంగా పటాన్‌చెరు స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, విద్యాలయాల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కోర్టు తీర్పులను గౌరవించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విడతలవారీగా సుదీర్ఘ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్న ట్లు వారు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులే కాకుండా ఇప్పటికే పార్టీలకతీతంగా కదిలి వస్తున్న వారందరి మద్దతు స్వీకరిస్తున్నామని అట్లాగే స్థానికంగా మౌనంగా ఉన్న వివిధ పార్టీల నేతల మౌనం పై కూడా కార్యచరణను తీసుకోబోతున్నట్లు ప్రకటించారు. త్వరలో వారిని సంప్రదించి వారి మద్దతు కూడా కూడగడతామని పేర్కొన్నారు. ఏది ఏమైనా పాఠశాల స్థల పరిరక్షణతో పాటు అక్కడ అత్యాధునిక పాఠశాల బిల్డింగ్ నిర్మాణానికి సుదీర్ఘ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆర్ వి ఎస్ రవి, వి.రమేష్ కుమార్ , బెజుగం శ్రీనివాస్ గుప్తా, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్, అడ్వకేట్లు నర్సింలు, విజయ్ కుమార్, ఆర్. జగదీశ్వర్, బిట్టు, వై. అశోక్ కుమార్, ఆర్. లక్ష్మి, జి. గోవిందరెడ్డి కమిటీ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో చర్చలు సఫలమైన సందర్భంగా కాంగ్రెస్ సంబరాలు



అక్కన్నపేట ఏప్రిల్ 25 మనం న్యూస్ : అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని జరిపారు.

ఈ సందర్భంగా అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలను ఆర్టీసీను పట్టించుకోలేదు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు నర రోజుల కాలం రోజుల్లోనే ఆర్టీసీ కార్మికులలకు రావాల్సిన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించిన ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని అన్నారు. ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఉద్యోగులకు భద్రత, హక్కులు, సంక్షేమ పథకాలు మరింత మెరుగ్గా అందుతాయని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించడంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండలంలోని సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ వార్షికోత్సవం లో పాల్గొన్న మంత్రి

సంగారెడ్డి ఏప్రిల్ 25 మనం న్యూస్ ప్రతినిధి.. ఆందోల్ నియోజకవర్గం లో మునిపల్లి మండలంలోని ఉదర లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ వార్షికోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీలను ప్రవేశపెట్టామన్నారు అందులో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రాంతంలో మొట్టమొదటి రెసిడెన్షియల్ స్కూల్ ఆందోల్ నియోజకవర్గంలోని బుదేరాలో ప్రారంభించడం జరిగిందన్నారు. బుదేరా రెసిడెన్షియల్ స్కూల్ లో డిజిటల్ విద్యను అందిస్తున్నామన్నారు విద్యార్థుల కోసం ఆధునిక బెడ్స్ కిచెన్ వేర్స్ అందించమన్నారు విద్యార్థినులకు అవసరాల కోసం ఉజ్వల భవిష్యత్తు ,బలమైన పునాది కోసం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్లో క్రీడా సదుపాయాలు కల్పనకు, డిజిటల్ లైబ్రరీ, పుస్తకాలను సమకూర్చామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. బుదేరా రెసిడెన్షియల్ స్కూల్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ రెసిడెన్షియల్ స్కూల్ గా అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గం విద్య, వైద్య రంగాల హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు.



## చున్నంబట్టి తండాలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

జహీరాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్: మొగుడంపల్లి మండలం లోని చునంభట్టి తాండలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలను ఆ తండా సర్పంచి గోవింద్ రాథోడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. స్థానిక వార్డు మెంబర్లతో కలిసి గ్రామ సర్పంచి శనివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పార్టీ పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో ఇంద్రమ్మ ఇల్లు పథకం కూడా ఒక హామీ అని ఈ హామీని క్రమ పద్ధతిలో అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పనిచేసే వారికి గౌరవిస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ప్రజల్లో రెవెంత్ రెడ్డి ప్రభుత్వ పట్ల మంచి అభిప్రాయం ఉందని పేర్కొన్నారు.

# పేదలకు కాంగ్రెస్ అండ

**ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి**

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలి**

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



మనం న్యూస్ వట్పల్లి ఏప్రిల్ 25:– రేగోడు మండల కేంద్రంలోని దుర్గమ్మ వీధిలో నూతనంగా నిర్మించిన ఆందోల్ విజయలక్ష్మి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని చిన్నారులతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారికి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్, నాయకులు పోలీస్ కృష్ణ, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, పిర్యా నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## రూ.200 కోట్లతో మంజీరా వాటర్ స్కీం పనులకు

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**మున్సిపల్, పబ్లిక్ హెల్త్ మిషన్ భగీరథ అధికారులతో జగ్గారెడ్డి సమీక్ష సమావేశం**

**త్వరలో సంగారెడ్డికి సీఎం**

సంగారెడ్డి ఏప్రిల్ 25 మనం న్యూస్ ప్రతినిధి.. సంగారెడ్డి పట్టణ ప్రజలకు ప్రతిరోజు రెండు గంటల పాటు స్వచ్ఛమైన మంచినీళ్లు అందించడానికి వందల కోట్లతో మంజీరా వాటర్ స్కిన్ మదన పనులు కు ప్రతిపదను సిద్ధం చేయాలని టిపిసిసి గారికి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులకు ఆదేశించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంగారెడ్డి పట్టణంలో ఆరు ఫీట్ల లోతులో గుంతల్లో దిగి నీళ్లు పట్టుకునే వారని ఆ సమయంలో సంగారెడ్డి పట్టణ ప్రజలు గుంతలు లేకుండా గ్రౌండ్ పై మాజీ రనీలు రావాలని ఎన్నికల్లో సమయంలో నన్ను కోరడంతో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంగారెడ్డిలో 230 కోట్లతో మంజీరా వాటర్ కి ఏర్పాటు చేయించాలని అన్నారు నాలుగు దిక్కుల పైప్ లైన్లు, ట్యాంకులు నల్లలు కనెక్షన్ నిర్మించడానికి నాలుగు సంవత్సరాల సమయం పట్టిందని అన్నారు. గతంలో నల్ల కలెక్షన్ కోసం 2000 నుండి 3000 రూపాయల వరకు ఖర్చు అయ్యేదని మున్సిపల్ లో ఒక్క రిజర్వేషన్ పెట్టి ఉచితంగా 18,000 మందికి మాంజిరా నీళ్లు కనెక్షన్ ఇచ్చి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూశానని గుర్తు చేశారు 2014 తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మిషన్ భగీరథ వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఎమ్మెల్యేగా లేకున్నా గత సంవత్సరం నుండి మళ్లీ దీనిపై రివ్యూ చేస్తున్నానని తెలిపారు. మంచిర్యాల లో ఇప్పుడున్న ఇంటెక్ వెల్ స్థానంలో మరింత లోపలికి ఇంటకు ఏర్పాటు చేయాలని అదనంగా ట్యాంకులు నిర్మాణం చేయాలని సూచించారు రోజు రెండు గంటల పాటు మంజీరా నీళ్లు రావాలని మరో 50 ఏళ్లకు సరిపడా నీటి సరఫరాకు ఇబ్బంది రావద్దని డిజైన్ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు వేయం 175 కోట్లతో కొత్తగా ప్రతిపాదన మాంజిరెడ్డి వద్ద అదనంగా 25 కోట్ల తో మరో ఇంటికి మొత్తంగా 200 కోట్ల ప్రతిపాదనలు చేసిన ట్లు అధికారులు తెలిపారు ప్రస్తుతం 12 ట్యాంకులకు అదనంగా 8 ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు 10 కోట్లతో కొత్తగా ఫిల్టర్ బెడ్ నిర్మాణం ఇంటెక్ ఇంటెక్ వెల్ నిర్మాణం చేయాలని సూచించారు 3.5 కోట్లతో 18 కిలోమీటర్ల కెపాసిటీతో ఉన్న పంపు నిర్మాణం చేయాలని సూచించారు కొత్తగా 50 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ పైప్లైన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఆదర్శనగర్ మాస్టర్ మైండ్, శ్రీనగర్ కాలనీ రాజు పార్క్ లో రెండు రెవిన్యూ కాలనీలు సాయి నగర్ చింతలపల్లి ట్యాంక్ నిర్మాణం చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలో ఎక్కడ కూడా నల్ల నీటి గుంతలు ఉండకూడదని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు పదేళ్లలో జరిగిన నష్టాన్ని పూర్తి చేయాలని సంగారెడ్డి ప్రజల కోసం 200 కోట్లు డిజైన్ చేస్తున్నామని అన్నారు మంజూరు హై టెండర్లు ప్రక్రియ పూర్తిచేసుకుని 2027లో పనులు ప్రారంభించి 2028 వరకు పనులు పూర్తీ అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రారంభించుకోవాలనేది ప్రణాళిక అని పేర్కొన్నారు ఎక్కడైతే సంగారెడ్డి పట్టణంలో మిషన్ భగీరథ పైప్లైన్ కలిపారు అది కట్ చేసి కొత్తగా నిర్మించే మంజీరా వాటర్ పైప్లైన్ కు కలపాలని అధికారులకు సూచించారు. సంగారెడ్డికి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని వచ్చే నెల ఐదో తేదీ వరకు పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.

# ప్రాథమిక విద్యను అంగన్ వాడి కేంద్రంలోనే ప్రారంభించాలి

## జహిరాబాద్ సీడీపీఓ సుశీల



జహిరాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్: అమ్మ ఒడి తర్వాత తమ తమ పిల్లలను అంగన్ వాడి కేంద్రం పాఠశాలలోనే చేర్పించి విద్యను అభ్యసించేందుకు తల్లి,దండ్రులు కృషి చేయాలని జహీరాబాద్ జోన్ సిడిపిఓ సుశీల పిలుపునిచ్చారు. ఇక నుంచి అంగన్ వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయడానికి తాము కృతనిశ్చయంతో ఉన్నామని ఉద్ఘాటించారు.శనివారంనాడు జహీరాబాద్ పట్టణంలోని ఆర్యానగర్ కాలనిలోని (28వ వార్డు) ఆరెకటికే సమాజ్ భవనంలో గర్భణీలకు శ్రీమంతాలు, ఆరు నేలలు నిండి, ఏడవ నేల మొదలైన పిల్లలకు అన్న ప్రాసన చేసుకోని, ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోన్న ప్రైమరీ స్కూల్ వేళ్లే విద్యార్థులతో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఒ సిశీల, జహీరాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీషా సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఒ సుశీల మాట్లడుతూ ప్రీప్రైమరీ విద్యార్థులకు అంగన్ వాడి కేంద్రా ల్లో కుల ఆదారీత కార్యక్రమాలు నిర్వహిస్తూ, అంగన్ వాడి టిచర్లు పిల్లలలో శారీరక, మానసిక, సంస్కృతిక, సృజన, బాషా నైపుణ్యాలను పెంపోందించే విధంగా విద్యను అందిస్తారని తెలిపారు. అమ్మ ఒడి తర్వాత అంగన్ వాడి బడుల్లోనే విద్యను అభ్యసించేందుకు తల్లి,దండ్రులు కృషి చేయాలని కోరారు.జహీరా బాద్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శిరీషా సురేందర్ రెడ్డి మాట్లడుతూ విద్యార్థుల తల్లి,దండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి డబ్బులు ఖర్చు చేయకుండా ప్రభుత్వల ద్వార నిర్వహించే అంగన్వాడీ బడులలో పూర్వ ప్రాథమిక విద్యను నేర్చుకోనేందు కు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు బోగ్గుల సంతోష్, బొగ్గుల స్వప్న, సెక్టార్ సూపర్ వైజర్ సునీత బాయి, జైనబ్ బక్షి, అంగన్ వాడి టీచర్లు నాగరాణి, కృష్ణవేణి,అతియా బేగం, జబీన్, జ్యోతి, సుమతి, రెహానా బేగం, సరిత, విజయ్, శీలా, తదితరులు పాల్గొన్నారు.



# గృహాలు, జనాభా గణన కీట్ల పంపిణీ



జహిరాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్: వచ్చే మే 11వ తేది నుండి ప్రారంభమయ్యే గృహాలు, జనాభా గణన (సెన్సెస్) నిమిత్తం ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు మాస్టరు ట్రేనర్లు తులసిరామ్ రాథోడ్, డి శ్రీనివాస్, ఓంకార్ స్వామిలు కలసి శిక్షణను అందించారు. ఈ శిక్షణలో భాగంగా చివరిరోజయిన శనివారంనాడు సిబ్బందికి గృహాలు జనాభా గణన (సెన్సెస్) కిట్లను అందించారు. జహీరాబాద్ టౌనులో మొత్తం 37 వార్డులకు గాను 199 బ్లాకులుగా ఏర్పాటు చేసి 199 ఎన్యూమ రేటర్లతో సెన్సెస్ చేయబడుతుంది. 37 మంది సూపర్ వైజర్లను నియమించారు. రిజర్వు పర్సన్ తో కలుపుకొని మొత్తం 249 ఉపాధ్యాయులను సెన్సెస్ కోరకు నియమించారు.జహీరాబాద్ రూరల్ కు ఇంఛార్జీ అధికారిగా స్థానిక తహాశీల్దారు పి దశరథ్, అర్బనుకు ఇంఛార్జీ అధికారిగా మున్సిపల్ కమీషనరు జైత్రామ్ నాయక్ లు వ్యవరిస్తారు.



## పేదింటి ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సహాయం అందించిన రావణ్ సిద్ధూ

జహిరాబాద్ ఏప్రిల్ 25 మనం న్యూస్: పేదింటి ఆడపిల్ల వివాహానికి భీం ఆర్మీ చీఫ్ రావణ్ సిద్ధూ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. పేద బీద బిక్కీఅణగారిన గుండెల్లో గొంతుకై వినిపించే గళం సిద్దు రావణ్ జహీరాబాద్ మండలం దిడ్గి గ్రామానికి చెందిన సంగయ్య స్వామి తనయ పెండ్లికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రానున్న భవిష్యత్తు కాలాలు ప్రతి ఇంటి ఆడబిడ్డ తన ఇంటి ఆడపడుచుగా భావించి, ఇంటి పెద్ద కొడుకునై అందరికీ ఆర్థిక సహాయం అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.





## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెన్ పహాడ్, ఏప్రిల్ 25 (మనం న్యూస్): పెన్ పహాడ్ విద్యుత్ సబ్టేషన్ పరిధిలోని 11 కెవి లైన్లలో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్న సందర్భంగా నేడు స్థానిక సబ్ స్టేషన్ కింద ఉన్న మండల కేంద్రంలో ఫీడర్ కింద ఉన్న ఇతర గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గృహ,వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్ శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.



## సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవ

### చెప్పులు కుట్టే వారికి గొడుగులు పంపిణీ

నల్లగొండ –ఏప్రిల్ 25 (మనం న్యూస్) : భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 15వ ఆరాధన దినోత్సవాన్ని(వర్ధంతి ) పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని, ఉదయం నల్లగొండ పట్టణములో వి టీ కాలనీ, బస్ స్టాండ్ , భాస్కర్ థియేటర్ ప్రాంతాల్లో రోడ్డు ప్రక్కన ఉన్న చెప్పులు కట్టుకొనే వారికి ఎండ నుండి కాపాడుకునే నిమిత్తము పెద్ద గొడుగులు పంచడం జరిగింది. అదేవిధంగా మిర్యాలగూడ బైపాస్ రోడ్డు వద్ద గల లెప్రసి కాలనీలో 100 మందికి మహా నారాయణ సేవ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డు వద్ద నిర్వహిస్తున్న చలివేంద్రములో ఈరోజు మంచి నీటితో పాటు మజ్జిగ కూడా పంపిణీ చేయడము జరిగింది.ఈనాటి సేవా కార్యక్రమాలలో సమితి కన్వీనర్ విశ్వేశ్వర్, స్త్రీ మరియు పురుషుల సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి : సర్పంచ్ శంకర్

నల్గొండ – ఏప్రిల్ 25 ( మనం న్యూస్) : కట్టంగూర్ మండలంయరసానిగూడెం గ్రామం లో శనివారం సర్పంచ్ ఆకిటి శంకర్ ముదిరాజ్ వేసవికాలం దృష్ట్యా గ్రామంలోని నీటి సరఫరా,పైప్ లైన్ ల లీకేజీలు ,పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా గడపగడప తిరుగుతూ వీక్షిస్తుండగా అక్కడక్కడ కొందరి ఇండ్లలోని నీటి సంపులు ఓవర్ ఫ్లో అయి నీళ్లు వృధా అవడం గమనించడం జరిగింది, వారికి వెంటనే నీటిని వృధా చేయకూడదని సంపు నిండగానే ట్యాప్ క్లోజ్ చేసుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా అక్కడక్కడ సాగర్ నీళ్ల మెయిన్ పైపుల లీకేజీలు గమనించి వెంటనే లీకేజీ పనులు సరి చేయాలని సిబ్బందికి సూచించడంజరిగింది.అదేవిధంగా వేసవికాలం దృష్ట్యా పశువుల కొరకు నీటి తొట్టిలను శుభ్రపరచి నీళ్లు నింపాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులకరం పూజిత నాగరాజు, కార్యదర్శి తీగల యాదయ్య ,వార్డు సభ్యులు నామ సైదులు పాల్గొన్నారు.

